క్లుప్తంగా

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ విజయ కుమారి

బిక్కవోలు: బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దామని రాజమహేంద్రవరం ఐసీడీఎస్ పీడీ, మండల ప్రత్యేక అధికారి విజయకుమారి అన్నారు. కిశోరి వికాసంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన, బాల హక్కులు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. గ్రామాల్లోని మహిళలకు కమిటీ సభ్యులు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వీడియో క్లిప్పింగుల ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ బీఎస్‌వీవీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల మందు పంపిణీ



పందలపాకలో ఎలుకల మందు అందజేస్తున్న ఉప సర్పంచ్ వెంకట రామారెడ్డి

బిక్కవోలు: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం రైతులకు ఎలుకల నిర్మూలన మందు పంపిణీ చేశారు. పందలపాక రైతు సేవా కేంద్రం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కొవ్వూరి మల్లికార్జున భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ సామూహికంగా ఈ మందును వినియోగించాలన్నారు. అప్పుడే ఎలుకల నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. ఉప సర్పంచ్ పడాల వెంకట రామారెడ్డి చేతుల మీదుగా రైతులకు మందు పంపిణీ చేశారు.

20 నుంచి పశు వైద్య శిబిరాలు

రంగంపేట: జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి జహంగీర్ కోరారు. ఆయన శనివారం మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 31 వరకూ మండలంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరాల్లో చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్స, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన వంటి సేవలు అందించడం జరుగుతుందన్నారు. పాడి రైతులందరూ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వడిశలేరు పశువైద్యాధికారి ఈ.జాన్‌పాల్ పాల్గొన్నారు.

సారా కేసులో మహిళ అరెస్టు



సారాతో పట్టుబడిన మహిళతో ఎక్సైజ్ అధికారులు

రంగంపేట: సారా కేసులో మహిళను అరెస్టు చేసినట్టు ఎక్సైజ్ సీఐ సుధ శనివారం తెలిపారు. స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సారా స్థావరాలపై దాడులు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా వడిశలేరులో కొల్లాబత్తుల మార్తమ్మను అరెస్టు చేశామన్నారు. ఆమె నుంచి ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

ఘనంగా సత్తెమ్మ తల్లి జాతర

బిక్కవోలు: గ్రామంలోని జువ్వలదొడ్డిలో కొలువైన సత్తెమ్మ తల్లి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గరగ నృత్యాలు, తీన్‌మార్ డప్పులతో గ్రామోత్సవం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

బిక్కవోలు: లారీ ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలోని బలభద్రపురంలో శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గదుల శ్రీను (57) వెల్డింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం శనివారం మెయిన్ రోడ్డుకు వచ్చి తిరిగి షాపు వద్దకు వెళుతున్నాడు. గ్రామంలోని గుబ్బాలమ్మ ఆలయం వద్ద అతడిని వెనుక నుంచి లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై ఎస్సై వాసంశెట్టి రవిచంద్ర కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాన్ని అనపర్తి సీహెచ్‌సీ తరలించారు.

ఆరుతడి.. లాభాల జడి

- రబీలో ఆరుతడి పంటలే మేలు
- సాగునీటి ఎద్దడిని నివారించవచ్చు
- రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు



మొక్కజొన్న పంట



నీటి ఎద్దడిని తట్టుకునే వంగడాలు

రాజానగరం: నిరంతరం అనేక ఒడుదొడుకులను ఎదుర్కొంటూ సాగులో మంచి దిగుబడులు సాధించాలనే తపనతో రైతులు కష్టపడుతుంటారు. వాతావరణం కలిసి వచ్చి, ప్రకృతి అనుకూలిస్తే వారి శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. లేకుంటే నోటి కాడికి వచ్చిన కూడు కాకులు తన్నుకుపోయినట్టుగా ఒక్కోసారి ప్రకృతి వైపరీత్యాలతో ఊహించని నష్టాలను చవిచూడాల్సి ఉంటుంది. కత్తిమీద సాముగా ఉండే వ్యవసాయంలో రబీ సీజన్‌లో మరింత ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం ఉత్తమం అంటున్నారు వ్యవసాయాధికారులు.

నీటి ఎద్దడే ప్రధాన సమస్య

సాధారణంగా ఈ సీజన్‌లో ప్రకృతి పరంగా నష్టాలు వాటిల్లే పరిస్థితులు పెద్దగా ఉండవు. కానీ నీటి ఇక్కట్లే ఎక్కువగా ఏర్పడుతుంటాయి. సాగుకు నీరు ఎంతో ముఖ్యమైనది కావడంతో నీటి ఎద్దడితో కూడా రైతులు ఒక్కోసారి అవస్థలు పడుతుంటారు. ఈ కారణంగానే ఈ సీజన్‌లో ఆలోచించి సాగులో ముందడుగు వేయాలంటారు. సాగు నీటి సదుపాయాలు ఉన్న చోట వరి పంటను సాగు చేస్తుంటారు. అయితే నీటి ఎద్దడి ఏర్పడే ప్రాంతాలలో మాత్రం సాహసించి వరి పంట వైపు వెళ్లకుండా ఆరుతడి పంటలు వేయడం మేలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

కౌలుదారులే అధికం

నియోజకవర్గంలో వ్యవసాయ భూములున్న రైతుల కంటే ఆయా భూములను శిస్తుకు తీసుకుని కౌలు చేసే వారే ఎక్కువగా ఉన్నారు. రాజానగరం మండంలోని నరేంద్రపురం, కలవచర్ల, నందరాడ, వెలుగుబంద, తూర్పుగానుగూడెం, రాజానగరం, తుంగపాడు, పుణ్యక్షేత్రం, కొండగుంటూరు, సంపత్‌నగరం, ముక్కినాడ, ముక్కినాడపాకలు వంటి ప్రాంతాలలో వ్యవసాయ బోర్లు ఎక్కువగా ఉన్నాయి. దీనితో ఈ ప్రాంతాలలో ఖరీఫ్, రబీ సీజన్‌లలోను వరినే సాగు చేస్తుంటారు. ఇక్కడ కౌలు కూడా అధికంగానే ఉంటుంది. సాధారణంగా ఏడాదిలో రెండు పంటలుగా వరిని సాగు చేసే చోట ఒక పంట కౌలుకుపోగా రెండో పంటతోనే కౌలు రైతులు గట్టెక్కుతారు. మిగిలిన ప్రాంతాలలో కౌలు సాగు బట్టి నిర్ణయించబడుతుంటుంది.

రాజానగరం మండలంలోని మెట్టప్రాంతాలతో పాటు సీతానగరం, కోరుకొండ మండలాలలో నీటి ఎద్దడిని తట్టుకునే తక్కువ కాల వ్యవధితో కూడిన వరి వంగడాలను ఎంచుకుని సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతాలలో ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపుతుంటారు. ఈ నేపథ్యంలో సీతానగరం, కోరుకొండ మండలాలలో గత ఏడాది సుమారు 8,500 ఎకరాలలో సాగు చేసిన మొక్కజొన్న విస్తీర్ణం ఈ సారి 15 వేల ఎకరాలకు పెరిగింది.

పెరిగిన మొక్కజొన్న విస్తీర్ణం

నియోజకవర్గంలోని మూడు మండలాలలో 21,500 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. ఈ పంటకు తెగుళ్ల బెడద పెద్దగా ఉండకపోవడంతో పాటు పంట దిగుబడి, ధరలు కూడా ఆశాజనకంగా ఉంటాయి. ఈ కారణంగానే రైతులు కూడా ఈ పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు ఇక్కడకు వచ్చి, మొక్కజొన్న దిగుబడులను కొనుగోలు చేసే అవకాశాలు కూడా పెరుగుతుండడం కూడా సాగు విస్తీర్ణం పెరగడానికి మరో కారణంగా చెప్పవచ్చు. రాజానగరం నియోజకవర్గంలో 21,500 ఎకరాల్లో మొక్కజొన్న, 120 ఎకరాలలో శనగ, 1500 ఎకరాలలో పొగాకు, 150 ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంటలను సాగుచేస్తున్నారు.

పంటలకు ప్రోత్సాహం

రబీ సీజన్‌లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగానే ఈ సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేస్తే మేలని సూచిస్తుంటాం. కానీ చాలా చోట్ల రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. ఇటీవల మొక్కజొన్న సాగు కూడా పెరుగుతూ వస్తోంది. పంట మార్పిడి విధానాన్ని పాటించి సాగు చేస్తే భూసారాన్ని కూడా పెంపొందించుకోవచ్చు. ఈ దృష్టితోనే రబీలో ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిస్తుంటాం.

– టీకే మల్లికార్జునరావు, సహాయ సంచాలకులు, వ్యవసాయశాఖ, కోరుకొండ

గ్రీవెన్స్‌కు హాజరు కానున్న కలెక్టర్

రాజానగరం: ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించనున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు కలెక్టర్ పి.ప్రశాంతి హాజరుకానున్నారు. ఈ విషయాన్ని తహసీల్దార్ జీఏఎల్ సత్యవతీదేవి శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందజేయాలని కోరారు.

ప్రత్యామ్నాయ పంటలతో ప్రయోజనం

రాజానగరం: ఆరోగ్యానికి హానికరమని భావిస్తున్న పొగాకు సాగును క్రమేపీ తగ్గిస్తూ, ప్రత్యామ్నాయంగా అపరాలు, మొక్కజొన్న పంటలను సాగు చేయడం మేలు అని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు సూచించారు. మండలంలోని సీతారామపురం ఆర్‌బీకేలో శనివారం పోషక ఆహార భద్రత పథకంపై శనివారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించారు. సీజన్లు మారుతున్నా పంటల మార్పిడి చేయకుండా ఏక పంట విధానాన్ని అనుసరించడం కూడా సరికాదన్నారు. పంటల మార్పిడి వలన తెగుళ్ల బెడదను చాలావరకు నివారించడంతో పాటు మంచి దిగుబడులు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ డి.శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయాధికారి ఎస్‌కే ఇమామి ఖాసిమ్, వీవీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

వైభవంగా పాశాలమ్మ రథోత్సవం



ఆకట్టుకున్న వేషధారణలు



రథంపై భక్తులకు దర్శనమిస్తున్న పాశాలమ్మ

మధురపూడి: కోరుకొండ మండలం కాపవరం గ్రామ దేవత పాశాలమ్మ రథోత్సవం శనివారం ఘనంగా జరిగింది. గత ఐదు రోజులుగా జరుగుతున్న అమ్మవారి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని రథంపై ఆశీనులు చేసి, గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం గ్రామంలోని రామాలయం, సచివాలయం, రాజరాజేశ్వరి సెంటర్ల మీదుగా బీసీ, ఎస్సీ పేటల్లో కొనసాగింది. అక్కడి నుంచి ఆలయానికి చేరుకుంది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని, కొబ్బరికాయ కొట్టి రథాన్ని ప్రారంభించారు. అమ్మవారిని బీజేపీ నేత కంబాల శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ పశ్చిమగానుగూడెం, జంబూపట్నం గ్రామాల్లోని అమ్మవార్ల ఆలయాలకు ఆర్థిక సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, గ్రామ సర్పంచ్ జాజుల రాము, ఎంపీటీసీ సభ్యుడు కాలచర్ల నాగు, హితకారిణి సమాజం మాజీ డైరెక్టర్ కాలచర్ల శివాజీ పాల్గొన్నారు.

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



పెదపూడి సీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, సిబ్బంది



కోరుకొండలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే బలరామకృష్ణ తదితరులు

మధురపూడి: పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా హైస్కూల్ ఆవరణ, కోరుకొండలోని ప్రధాన రహదారిపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెత్తను పేరుకుపోకుండా చూడటం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. దీనికి ముందు కోరుకొండ ప్రధాన కూడలిలో ఎంపీడీఓ బత్తిన అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మీసరోజ, ఈఓపీఆర్డీ మహేశ్వర ప్రతాప్, కోరుకొండ సీఐ సత్య కిషోర్, ఎస్సై శ్యామ్ సుందర్, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పెదపూడి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పెదపూడి సీహెచ్‌సీ సూపరింటెండెంట్ పి.అనూష అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సీహెచ్‌సీలో శనివారం పరిశుభ్రత చర్యలు చేపట్టారు. పరిసరాలతో పాటు ఆస్పత్రి ఆవరణను శుభ్రం చేశారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో ఈ కార్యక్రమం జరిగింది. వైద్య నిపుణులు రాముడు, హర్షవర్ధన్, సుభాష్, శ్రావణి పాల్గొన్నారు.

ఖైదీలపై వివక్ష చూపొద్దు



సెంట్రల్ జైలులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి గంధం సునీత, చిత్రంలో ప్రకాష్‌బాబు

కంబాలచెరువు: కారాగారంలోని ఖైదీలపై కుల, మత, లింగ వివక్ష చూపరాదని జిల్లా ప్రధాన జడ్జి గంధం సునీత అన్నారు. బోర్డు ఆఫ్ విజిటర్స్‌తో కలిసి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాన్ని శనివారం జడ్జి గంధం సునీత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాష్‌బాబు సందర్శించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మోడల్ ప్రిజన్స్ మాన్యువల్, 2016లోని 29వ అధ్యాయం ప్రకారం జైలు అధికారులకు జారీ చేసిన అన్ని నియమాలు, నిబంధనలు, ఆదేశాల ప్రకారం కుల, మత, లింగ వివక్షత లేకుండా ఖైదీలను చూడటం, వాటి అమలుకు సంబంధించిన పరిశీలన చేశారు. ఖైదీల జీవన పరిస్థితులు, సాధారణ పరిశుభ్రత, పారిశుద్ధ్యం, బ్యారక్స్‌లో వాష్ రూమ్‌లు, మురుగునీటి నిర్వహణ, భద్రత, ఆహార ప్రమాణాలు, వసతులను, సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఖైదీలతో మాట్లాడుతూ న్యాయవాది లేని వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు. ఖైదీలకు ఎలాంటి న్యాయ సమస్యలున్నా పారా లీగల్ వలంటీర్ల ద్వారా, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా సంస్థకు తెలియజేయాలన్నారు.

సమాజానికి వేమన పద్యాలు చాలా అవసరం

కడియం: వేమన శతక పద్యాలు నేటి సమాజానికి చాలా అవసరమని ప్రముఖ విద్యావేత్త తోరాటి వసంతరావు అన్నారు. చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి కళాసేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అడపా సుబ్రహ్మణ్యం, చిలుకూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం వేమన జయంత్యుత్సవం నిర్వహించారు. వేమగిరి బుద్ధ విహార్ అధ్యక్షుడు యార్లగడ్డ మైత్రేయి నెలకొల్పిన భారీ వేమన విగ్రహానికి పూలమాలలు వేసి, పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమితి గౌరవ అధ్యక్షుడు తోరాటి మాట్లాడుతూ నేటి సమాజంలో నూతన తరానికి వేమన పద్యాలు ఎంతో అవసరమన్నారు. అనంతరం వేమన శతక పద్యాల పుస్తకాలను పలువురికి బహూకరించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఆకుల వీర్రాజు, చెళ్లపిళ్ల కమిటీ సభ్యులు తమ్మిశెట్టి ప్రసాద్, డి.నీలకంఠరావు, ఆకుల సూర్యనారాయణ పాల్గొన్నారు.

బిక్కవోలు మండలంలోని అధికారులు

పేరు	హోదా	ఫోన్ నంబర్
వి. శ్రీనువాస్	ఎంపీడీవో	98484 96088
ఎస్.జాన్ మిల్టన్	పంచాయతీ విస్తరణాధికారి	91103 94865
–	తహసీల్దార్	98499 03913
బీబీఎస్‌వీవీ కృష్ణ	డిప్యూటీ తహసీల్దార్	98664 84845
యువై రత్నం	అసిస్టెంట్ ఇంజినీర్, పంచాయతీరాజ్	70369 77405
ఎస్.శామ్యూల్ జాన్	వ్యవసాయ శాఖ ఏవో	83310 56572
సీహెచ్‌వీవీ సత్యనారాయణ	మండల విద్యాశాఖ–1	93942 22224
కె.పూర్ణచంద్రరావు	మండల విద్యాశాఖ –2	79811 74295
కె.సాయి కుమార్	ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్	91111 99576
రాంబాబు	ఏఈ, రోడ్డు భవనాల శాఖ	63013 27292
ఏ.సరోజి	ఏఈఈ, నీటి పారుదల శాఖ, బిక్కవోలు	98851 33949
కె.బుజ్జిదొర	ఏఈ, విద్యుత్ శాఖ	94408 12650
వి.వనమయ్య	ఏఈ, హౌసింగ్	70939 30486
వి.రవిచంద్ర కుమార్	ఎస్సై	94409 04851
డాక్టర్ ప్రణీత్	వెటర్నరీ వైద్యులు, బిక్కవోలు	94942 40289
డాక్టర్ దుర్గాదేవి	పీహెచ్‌సీ వైద్యులు, బిక్కవోలు	80085 40157
డాక్టర్ విజయలక్ష్మి	పీహెచ్‌సీ వైద్యులు, కొంకుదురు	63032 21241
అగస్టీన్	ఏపీవో ఉపాధి హామీ	70939 98252
టి.సుప్రియ	ఏపీఎం వెలుగు	79933 25064
శాంతి	ఐసీడీఎస్ సూపర్‌వైజర్, బిక్కవోలు	91770 60757
కృష్ణవేణి	ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఊలపల్లి సెక్టార్	63052 13882
జెర్సీ ఫోరెన్స్	ఐసీడీఎస్ సీడీపీవో, రంగంపేట ప్రాజెక్టు	94910 51561
ఎస్.ప్రభు కృష్ణ.	ఏఎస్ఓ	94937 89131

ఎన్టీఆర్ సేవలు స్ఫూర్తిదాయకం




రామవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, పార్టీ శ్రేణులు

పెదపూడి: టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. అనపర్తి మండలం రామవరం, పోలమూరు, అనపర్తి గ్రామాల్లో శనివారం ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోదావరి తూర్పుడెల్టా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే అనపర్తి దేవీచౌక్ సెంటర్‌లో స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

మధురపూడి: కోరుకొండ మండలంలో ఎన్టీఆర్ వర్ధంతిని నిర్వహించారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. రాజమహేంద్రవరం మార్కెట్ యార్డు కమిటీమాజీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, బూరుగుపూడి పీఏసీఎస్ చైర్మన్ కంటే నాగకేశవరావు పాల్గొన్నారు.

బిక్కవోలు: పందలపాక – తొస్సిపూడి జంక్షన్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ సభ్యులు పడాల వెంకట రామారెడ్డి, కొమరిపాలెం డీసీ చైర్మన్ కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, పందలపాక ఉప సర్పంచ్ పడాల వెంకటరామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేఎల్‌ఎం సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో నినాదాలు చేస్తున్న జేఎల్ఎంలు, రాష్ట్ర నాయకులు

రాజమహేంద్రవరం రూరల్: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్–2 జూనియర్ లైన్ మెన్ల (జేఎల్‌ఎం) సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్రస్థాయి నాయకులు డిమాండ్ చేశారు. లాలాచెరువు హౌసింగ్ బోర్డు కాలనీలోని మహాత్మా గాంధీ సైకిల్ వర్తకుల సంఘం కల్యాణ మండపంలో శనివారం రాష్ట్ర స్థాయి జూనియర్ లైన్ మెన్ గ్రేడ్–2 ఎనర్జీ అసిస్టెంట్ కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. రాష్ట్రంలోని జేఎల్‌ఎం లకు జరుగుతున్న అన్యాయం, విధి నిర్వహణలో జరుగుతున్న ప్రమాదాలపై రాష్ట్ర నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, జేఎల్‌ఎంలకు ఏపీఎస్ఈబీ నిబంధనల ప్రకారం పాత పద్ధతిలో సర్వీస్ రెగ్యులేషన్స్ అమలు చేయాలన్నారు. ప్రమోషన్ ఛానల్ కల్పిస్తూ విద్యుత్ ప్రమాదాలలో మరణించిన బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రులకు తమ సమస్యలపై వినతి పత్రాలు అందిస్తామని, అప్పటికి స్పందించకపోతే భవిష్యత్తులో ఎనర్జీ అసిస్టెంట్ల సమస్యలపై రాష్ట్ర వ్యాప్త నిరసనలు తెలియజేస్తామన్నారు. సమావేశంలో పి.రాజు, సీహెచ్ కేశవ, జి.సూర్యనారాయణ, ఐ.తాతాజీ, ఎం.రాము పి.వీరబాబు పాల్గొన్నారు.

బలమైన కార్మికోద్యమం నిర్మించాలి

ధవళేశ్వరం: ఇరిగేషన్ కార్మికోద్యమ నిర్మాత పి.మనోహర్ పిళ్లై, ప్రజా దర్శకుడు టీజే రామనాథం స్ఫూర్తితో బలమైన కార్మికోద్యమం నిర్మించాలని సీఐటీయూ సీనియర్ నాయకుడు టీఎస్ ప్రకాష్ పిలుపు నిచ్చారు. ధవళేశ్వరం సీఐటీయూ కార్యాలయంలో శనివారం పిళ్లై, రామనాథం వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్ మూర్తి అధ్యక్షత వహించారు. తొలుత పిళ్లై, రామనాథం చిత్రపటాలకు టీఎస్ ప్రకాష్, గురవారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ విధానాలతో అన్ని ప్రజా వ్యవస్థలను కార్పొరేట్లకు ప్రభుత్వాలు ధార పోస్తున్నాయన్నారు. ఇలాంటి అంశాలను 1990లోనే తమ కళారూపాలు, ఉపన్యాసాల ద్వారా ప్రజలకు పిళ్లై, రామనాథం వివరించారన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సర్దుబాటు చార్జీలు, స్మార్ట్ మీటర్ల భారానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కర్రి రామకృష్ణ, టి.సావిత్రి, ప్యారీలింగం, ఎస్ఆర్ మోహన్, పడాల రామకృష్ణ, గురవారెడ్డి, కె.రంగారావు, శేషారావు పాల్గొన్నారు.

నర్సరీని సందర్శించిన ఆర్డీవో కృష్ణ నాయక్



ఆర్డీవో కృష్ణనాయక్‌కు మొక్క అందజేస్తున్న పెద్ద సత్యనారాయణ

కడియం: కడియపులంకలోని సత్యదేవ నర్సరీని రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణ నాయక్ శనివారం సందర్శించారు. ఆయనకు నర్సరీ చైర్మన్ పుల్లా పెద్ద సత్యనారాయణ స్వాగతం పలికారు. అక్కడి మొక్కలను, పెంచే విధానాన్ని చూసి రైతులను ఆర్డీవో అభినందించారు. నర్సరీని స్థాపించిన కడియం నర్సరీ మ్యాన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పుల్లా చంటియ్యకు నివాళులర్పించారు. దేశ విదేశీ మొక్కలతో సత్యదేవ నర్సరీ కనువిందు చేస్తోందన్నారు. ఆయన వెంట కడియం తహసీల్దార్ పోసిబాబు ఉన్నారు.

రాజానగరం మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎంపీడీఓ	ఎస్‌జే ఝాన్సీ	96520 77166
తహసీల్దార్	ఎస్.లక్ష్మీలావణ్య	98499 03900
డిప్యూటీ తహసీల్దార్	ఎ.కుమారి	99491 00395
మండల సర్వేయర్	ఇ.అనిత	81794 14568
మండల సివిల్ సప్లయిస్ డీటీ	గొలుగూరి బాపిరాజు	91823 02929
మండల రీసర్వే డీటీ	బి.క్రాంతి	7382 286190
మండల వ్యవసాయాధికారి	ఎస్‌కే ఇమామి ఖాసిం	83310 56550
మండల ఇంజినీర్	సంపత్ కుమార్	98661 35609
విద్యుత్ శాఖ ఇంజినీర్, రాజానగరం	సుధాకర్	94408 12623
విద్యుత్ శాఖ ఇంజినీర్, సంపత్ నగరం	సత్యప్రసాద్	94408 12627
మండల విద్యాశాఖాధికారి– 1	రామన్నదొర	94409 13928
మండల విద్యాశాఖాధికారి– 2	జ్యోతిప్రసాద్	94401 71896
ఐసీడీఎస్ ప్రాజెక్టు, సీడీపీఓ	టి.నాగమణి	94408 14693
ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) ఏపీఎం	సునీత	79933 25065
గృహ నిర్మాణ శాఖ డీఈ	ఆర్‌వీ బాబు	70939 30566
గృహనిర్మాణ శాఖ ఏఈ	ఏవి రామారావు	70939 30478
సబ్ రిజిస్ట్రార్, రాజానగరం	వెంకటేశ్వరరావు	70939 21434
పోలీసు శాఖ		
రాజానగరం సీఐ	ఎస్‌పీ వీరయ్య గౌడ్	94407 96585
రాజానగరం ఎస్సై– 1	మనోహర్	94932 06031
ఎస్సై– 2	నాగేశ్వర్	94904 91132
బొమ్మూరు సీఐ	కాశీ విశ్వనాథ్	94407 96533